# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శనివారం 18 నవంబర్ 2023 పేజీలు : 6





## సరెండర్ చేయాల్సింది జేడీఏను కాదు..పెత్తనం చేసిన మంత్రుల్ని

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



# చినుకు లేక.. చింత!

## తీవ్ర వర్షాభావం..రైతులు సంకట స్థితికి!

- అగమ్య గోచరంలో అన్నదాతల ఆక్రందనలు
- రబీ సీజన్ కు గండం..సాగు ప్రశ్నార్థకం
- జలాశయాల్లో అడుగంటిన నీరు
- స్పష్టత లేని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం
- ప్రజాప్రతినిధులు అధికారులు తీరుపై అయోమయం
- కార్తెలపై సన్నగిల్లిన ఆశలు
- తుఫాన్ పైనే రైతన్నల ఆశలు, ఎదురుచూపులు
- జిల్లాలో మొదలైన కరువు ఛాయలు

అన్నదాతల అవస్థలు

2




వర్షాభావంతో ఎండిపోయిన పంటలు ఎండిపోతున్న పంటలు రైతులను ఆవేదనకు గురి చేస్తున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతన్నకు కన్నీరు తెప్పిస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ మొదలైనప్పటి నుంచి అరకొరగానే వానలు కురిశాయి. ఈ వర్షాలకే రైతులు వివిధ రకాల పంటలు సాగు చేశారు. అడపాదడపా కురిసిన వర్షంతో పంటలు ఒక దశ వరకు వచ్చాయి. ఆ తర్వాత వర్షం పూర్తిగా ముఖం చాటేశాడు. చేతికి వచ్చే దశలో ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. వేల రూపాయలు ఖర్చు చేసి దిగులు చెందుతున్నారు. వర్షాధారంగా సాగు చేసిన మెట్ట పంటలను వర్షం దెబ్బ తీసింది. సకాలంలో వానల్లేక వేసిన పంటలు చేతికి అందివస్తాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)



## ధర్మారెడ్డి ఓ అవినీతి దొంగ!

- విరుచుకుపడిన టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి
- ధర్మారెడ్డితో చర్చకు రెడీ
- ప్లేస్, టైం డిసైడ్ చేయాలని సవాల్ !

ధర్మారెడ్డితో తాను చర్చకు రెడీగా ఉన్నానని టీడీపీ ఆనం వెంకటరమణారెడ్డి ప్రకటించారు. టీటీడీ ఈవో ఓ ఫేక్ ఆఫీసర్ అని మరోసారి ఆరోపణలు గుప్పించారు.

2

## సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

- ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి
- కె.నారాయణ స్వామి

3



ప్రజాప్రశ్న శనివారం 18 నవంబర్ 2023

# ధర్మారెడ్డి ఓ అవినీతి దొంగ

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డిపై టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. ధర్మారెడ్డి ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నానని, సమయం, వేదిక ఎప్పుడు చెప్పినా తాను సిద్ధమని సవాల్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఒక దొంగని.. ఆయనకు అర్హత లేదని తెలిసినా.. ఈవోగా నియమించారని విమర్శించారు. ఢిల్లీ కేంద్రంగా రక్షణశాఖలో ఎస్టేట్ ఆఫీసర్‌గా పనిచేశారని, ధర్మారెడ్డిది మున్సిపాలిటీలో సర్వేయర్ స్థాయి మాత్రమేనని అన్నారు. టీటీడీ ఇంఛార్జ్ ఈవో ధర్మా రెడ్డి ఒక దొంగ.. ఒక బ్రోకర్ అని విమర్శించారు. టీటీడీ ఈవో నియామకానికి సంబంధించి చల్లా కొండయ్య కమిషన్ నిర్ణయాలను ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ ఆమెదించిందని గ్నుచేశారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తర్వాత టైటిఫిలో ధర్మారెడ్డి వోఎస్‌డీగా నియమితులయ్యాడు.. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత కొత్త పోస్ట్ సృష్టించి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమించారు. వైఎస్ కుటుంబం కోసం ఢిల్లీలో చక్రం తిప్పే ధర్మారెడ్డికి తిరుమలలో ఉద్యోగం ఇచ్చారు అని విమర్శించారు. 1987 చట్టం ప్రకారం ఈవో, జేఈవో ఉండగా అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. దీనికి అసెంబ్లీ ఆమోదం ఉందా..? అసెంబ్లీ ఆమోదం లేదు కాబట్టే ధర్మారెడ్డి ఒక డమ్మీ అని స్పష్టం చేశారు. రక్షణ శాఖ ఎస్టేట్ ఆఫీసర్ అయిన ధర్మారెడ్డి తన స్థాయి ప్రిన్సిపల్ సెక్రటరీ అని చెప్పుకోవడం సిగ్గుచేటు.. తహసీల్దార్, ఆర్డీవోగా కూడా పని చేయని ధర్మారెడ్డికి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా అర్హత లేదని స్పష్టం చేశారు. ధర్మారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఒక ఫేక్ ఆఫీసర్ అన్నారు. రూ. 4వేల కోట్లున్న తిరుమల బడ్జెట్ కు ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ ఆఫీసర్ ను అధికారిగా చంద్రబాబు వేశారు ఐ.ఆర్.ఎస్ అధికారి ఉంటే దేవస్థానం డబ్బులు దొంగిలించడానికి వీలు ఉండదు కాబట్టి ఒక ఛార్టర్డ్ అకౌంట్ గా ఉన్న ఆఫీసర్ ను చీఫ్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించారు అని గుర్తుచేశారు. టీటీడీకి తన వల్లే డొనేషన్లు వస్తున్నట్లుగా ఈవో ధర్మారెడ్డి చెప్పడం సిగ్గుచేటని ఆనం వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని చూసి ప్రేమతో డోనేషన్లు ఇస్తుంటే.. తన వల్లే వస్తున్నాయని చెప్పుకోవడం ఏమిటన్నారు. నాలుగేళ్లలో 16 వేల కోట్ల రూపాయల నిధులను ఇష్టనుసారం ఖర్చు పెట్టారు.. ప్రతీ లెక్కా తేల్చుతాం.. అని వార్నింగ్ ఇచ్చారు. తిరుమల అభివృద్ధి కోసం చంద్రబాబు నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. అయితే, ఇప్పుడు తిరుమలలో జరుగుతున్న ఆర్థిక లావాదేవిలపై విచారణ జరపాలన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యలో ధర్మారెడ్డికి కూడా సంబంధం ఉందని ఆనం ఆరోపంచారు. వివేకానంద రెడ్డి కూతురు సునీతానే ఈ విషయం చెప్పిందన్న ఆయన.. సెంట్రల్ సర్వీసెస్ లో ఉన్న ధర్మారెడ్డికి ఢిల్లీలో వైఎస్ అవినాష్ రెడ్డి ఇంట్లో ఏం పని అని ప్రశ్నించారు. త్వరలో వీఆర్ఎస్ తీసుకొని ధర్మారెడ్డి.. నంద్యాల లోక్ సభ స్థానం నుండి వైసీపీ తరపున బరిలోకి దిగాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో సీఎం వైఎస్ జగన్ కు బ్రోకరేజ్ చేస్తున్న ధర్మారెడ్డిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## 19న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 19న పుష్పయాగ మహోత్సవం జరగనుంది. 18న సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం జరుపుతారు. మధ్యాహ్నం ఒకటి నుంచి అయిదు గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీ మలయప్పస్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జిత సేవలను రద్దు చేసింది.



# సరెండర్ చేయాల్సింది జేడీఏను కాదు.. పెత్తనం చేసిన మంత్రుల్ని

అక్రమాలకు పాల్పడిన ఇరిగేషన్ అధికారులను వదిలేసి నిజాయతీగా ఈ క్రాఫ్ వివరాలు వెల్లడించిన జేడీఏను సరెండర్ చేయడం బాధాకరం. సోమశిల పరిధిలో జరిగిన నీటి వృథాతో రూ.2700 కోట్ల విలువైన 13.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడిని రైతులు నష్టపోయారు. ఈ నష్టానికి జిల్లా మంత్రి, ఇన్ చార్జి మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు బాధ్యత వహించాలి. రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి. నెల్లూరు జిల్లాలో జరిగిన నీటి వృథా, కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్టు చూపి వందల కోట్లు భోంచేసిన వ్యవహారంపై విచారణ జరిపించాలని సీఎం జగన్ రెడ్డికి లేఖ రాస్తున్నారైతులు, రైతులు అని కోతలు కోసే సీఎం జగన్ రెడ్డి ఈ విషయంలో చర్యలు తీసుకుని అన్నదాతలపై తనకున్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.


వచ్చేది టీడీపీ ప్రభుత్వమే. అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మంత్రులు కాకాణి అండ్ అంబటి కలిసి నెల్లూరు జిల్లా 70 ఏళ్ల చరిత్రలో రైతులు తొలిసారిగా మొదటి పంటకు నీటిని వెతుక్కునే పరిస్థితి తెచ్చారు .ఈ ఏడాది రెండో పంట సందర్భంగా 40 టీఎంసీల నీటిని లక్ష ఎకరాలకే వినియోగించారు. అక్కడ 30 టీఎంసీల నీటిని వృథా చేసేశారు. మొదటి పంటలో సోమశిల కింద 15 టీఎంసీలు, మొన్న సీజన్ లో కండలేరు కింద 10 టీఎంసీలు వృథా అయ్యాయి. మొత్తంగా సోమశిల జలాశయం కింద 45 టీఎంసీలు, కండలేరు కింద 10 టీఎంసీలు వృథాగా బురదలో కలిసిపోయాయి. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు సోమశిల నుంచి 43 టీఎంసీల నీటిని అధికారికంగా వదిలారు. అంబటి రాంబాబు పర్యవేక్షణలోని ఇరిగేషన్ అధికారులేమో 3.11 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షణలోని వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం జిల్లాలో 97 వేల ఎకరాల పంట మాత్రమే పండించారని వివరాలు వెల్లడించారు. సీఎం జగన్ రెడ్డి సొంత పత్రికలో మాత్రం 1.05 లక్షల ఎకరాల్లో రెండో పంట పండించారని అక్టోబర్ 2వ తేదీన రాశారు .నీటి వృథాపై ఐఏబీ సమావేశంలో పరువు పోగొట్టుకుని, రైతులు, ఎమ్మెల్యేల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి దిష్టిబొమ్మ మాదిరిగా కూర్చుండిపోయారు .చివరకు జిల్లా వ్యవసాయ అధికారిని బలిచేశారు. ఇరిగేషన్ అధికారుల మాదిరిగా తప్పుడు లెక్కలు ఇవ్వలేదని ఆయనను సరెండర్ చేసి యుద్ధప్రాతిపదికన రిలీవ్ చేసేశారు .వ్యవసాయ శాఖ మంత్రిని సరెండర్ చేయాల్సిందిపోయి జేడీఏను సరెండర్ చేయడం దురదృష్టకరం ఇరిగేషన్ శాఖలోని అన్ని విభాగాల కింద పనులు చేసినట్టు చూసి రూ.1500 కోట్లు తినేశారు. 45 టీఎంసీల నీటిని బురదపాల్జేశారు. 2002లో అందుబాటులో ఉన్న 13.47 టీఎంసీల నీటితో అప్పటి కలెక్టర్ అనంతరామ్ సహకారంతో అన్ని శాఖల అధికారులను నేను సమన్వయం చేసుకుని ఆరుతడులతో పంటల్ని కాపాడాం. ప్రస్తుతం వృథా అయిన 45 టీఎంసీల నీటితో 4.50 లక్షల ఎకరాల్లో పంట పండించే అవకాశం ఉండేది. జిల్లాలో ఎకరాకు మూడు టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వస్తుంది. 4.50 లక్షల ఎకరాలకు సంబంధించి 13 లక్షల 50 వేల టన్నుల పంట దిగుబడిని రైతులు నష్టపోయారు. టన్నుకు రూ.20 వేలు కనీస మద్దతు ధర లెక్కన రూ.2700 కోట్ల ధాన్యం ఉత్పత్తిని కోల్పోయారు. రైతులు కోల్పోతున్న మొత్తాన్ని నష్టపరిహారంగా ప్రభుత్వమే చెల్లించాలి. తప్పుడు లెక్కలు ఇచ్చిన వ్యవసాయ అధికారులపైన, పెత్తనం చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డిపైన, కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్టు చూపి కోట్లు భోంచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలపైనా, 220 మంది లస్కర్లకు మూడేళ్లుగా జీతాలు ఇవ్వనివారిపైనా చర్యలు తీసుకోకుండా జేడీఏను సరెండర్ చేయడం విడ్డూరంగా ఉంది ఇంత నష్టానికి కారణమైన మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబును సరెండర్ చేయాలని సీఎం జగన్ మోహన్ రెడ్డికి లేఖ రాస్తున్నాను .రైతులు, రైతులు అంటూ కోతలు కోయడం కాదు..నిజంగా అన్నదాతలపై అభిమానం ఉంటే నెల్లూరు జిల్లాలో జరిగిన నీటి దుర్వినియోగంపై విచారణ జరిపించాలి. కాలువల్లో పూడిక తీత పేరుతో జరిగిన వందల కోట్ల స్వాహాపై విచారణ జరపాలి. వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదటి మూడేళ్లలో గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు .ఇప్పుడు రష్యా – ఉక్రెయిన్ యుద్ధం, యూరప్ దేశాల్లో కరువు నేపథ్యంలో ఇక్కడి ధాన్యానికి ధర వస్తే అన్నీ వున్నా అల్లుడి నోట్లో శనిలా ఇక్కడ నీళ్లు లేకుండా చేసేశారు .ఇరిగేషన్ సెంట్రల్ డివిజన్ ఈఈ నీటి యాజమాన్యాన్ని పూర్తిగా గాలికొదిలేసి వైసీపీ నాయకులతో కలిసి జలవనరుల్లోని గ్రావెల్, మట్టి వ్యాపారంలో ఆరితేరారు. జేడీఏను సరెండర్ చేసిన జిల్లా అధికారులకు ఇరిగేషన్ ఈఈపై చర్యలు తీసుకునే దమ్ము, కాలువల్లో వందల కోట్ల స్వాహాపై విచారణ జరిపించే ధైర్యం లేదు .కండలేరు కింద 2.4 టీఎంసీల హక్కు కలిగిన మనుబోలు మండల రైతులకు నీళ్లు ఇవ్వబోమని తెలుగు గంగ ఎస్ఈ చెబుతారట .పరిశ్రమలకు 1.25 టీఎంసీలకు ఆయన నీళ్లు ఇవ్వాలంట. కండలేరు కింద ఏ పరిశ్రమకు నీళ్లు ఇస్తాడో ఇన్ చార్జి మంత్రి అంబటికి డాన్సులేసేందుకు సమయం దొరుకుతుంది కానీ, తగలబడిపోతున్న నెల్లూరు జిల్లాలో ఒక్క అరగంట సమీక్ష నిర్వహించడానికి తీరిక లేకుండా పోయింది. వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. ఈ అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరినీ

# చినుకు లేక.. చింత!



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తీవ్ర వర్షాభావం రైతులకు శాపంగా మారింది. ఈ ఏడాది రబి సాగు ప్రశ్నార్థకమైంది. రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా అయోమయంగా మారింది. తెలుగుగంగ జలాలు జిల్లాలోని అన్ని చెరువులకు సాగునీరు నిలిపేశారు. కండలేరులోనూ చుక్కా నీరు కనిపించడం లేదు. సోమశిల జలాశయం అడుగంటడంతో ఈఏడాది రైతులకు నిరుపయోగంగా మారింది. సోమశిల జలాశయంలో నీరు వచ్చే పరిస్థితి కనిపించలేదు. ఇదే నవంబర్ నెలలో గత ఏడాది నారుమళ్లు చల్లకాలు, నాట్లతో కనిపించిన మాగాని భూములు ఈ ఏడాది ఇప్పుడు బీడుగా దర్శనమిస్తున్నాయి. ఎక్కడ చూసినా రైతుల్లో ఆందోళన, నిరాశ నిస్పృహ, జిల్లా సాగునీటి సలహా మండలిలో జరిగిన సమావేశంలో స్పష్టమైన సమాచారం లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. కండలేరు కింద అక్కడక్కడ కొందరు నారుమళ్లు పోసుకున్నారు. బోర్లు ఫిల్టర్ పాయింట్ల



కింద సేద్యం చేసుకుంటున్నా రైతులు ముందు మిగిలారు. తెలుగు గంగ సోమశిల జలాశయం నమ్ముకున్న రైతులకు మొండి చేయ్యి మిగిలింది. ఇక కార్తెల్లో వర్షాలు తుసుమన్నాయి. చిత్త స్వాతి కార్తెల్లో వాన జాడే లేదు. విశాఖ కార్తె ఈనెల 20 కి ముగుస్తుందని ఈ కార్తెపైనే రైతన్నలు నమ్మకం పెట్టుకుని ఉన్నారు. ఈ కార్తెకి రెండు రోజులే గడువు ఉండడంతో రైతులకు ఈ కార్తె మీద ఆశలు సన్నగిల్లాయి. ఇక బంగాళాఖాతంలో తుఫాను కోసమే రైతుల ఎదురుచూస్తున్నారు. గత పది సంవత్సరాల నుండి ఎప్పుడు ఈ పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం మీద ఆధారపడిన వ్యవసాయ కూలీల కుటుంబాలు ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది. కరువు ఛాయలు మొదలయ్యాయి. 63 శాతం లోటు వర్షపాతం ప్రభుత్వానికి సంకటంగా మారింది. ఇప్పుడు ప్రభుత్వానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులు పెద్ద సమస్యగా తయారయ్యాయి. జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావం చర్చనీయాంశమైంది.

ప్రజాప్రశ్న
శనివారం 18 నవంబర్ 2023

# సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

**తిరుపతి బ్యూరో( ప్రశ్న న్యూస్ ) :** ఈ నెల 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సూళ్లూరుపేట నందు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని ఎలాంటి అలసత్వం లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కే నారాయణ స్వామి మరియు రాష్ట్ర అటవీ, విద్యుత్తు, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి సంయుక్తంగా అన్నారు. శుక్రవారం ఉదయం సూళ్లూరుపేట నియోజక వర్గం తడ మండలం మాంబట్టు సమీపంలో అపాచీ పరిశ్రమ దగ్గర సిఎం పర్యటన హెలిప్యాడ్, బహిరంగ సభ వేదిక, పార్కింగ్ స్థలాన్ని ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి కె. నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్తు, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు సంయుక్తంగా తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి, ఎమ్మెల్సీలు మేరుగ మురళి, బల్లి కళ్యాణ చక్రవర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ రాంకుమార్, జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి, జెసి డి కె బాలాజీ, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిన అనంతరం స్థానిక సూళ్లూరుపేట టివిఆర్ఆర్ కల్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదలందరి పక్షపాతి , నవరత్నాల అమలుతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న మన సంక్షేమ సారథి మన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అందరు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలనీ కోరారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు.సమావేశ ప్రారంభంలో కలెక్టర్ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం నందు రాష్ట్ర



ముఖ్యమంత్రి ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న నేపథ్యంలో ముందస్తుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు బాధ్యతలు కేటాయించామని మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు వివరించారు. సభావేదిక వద్ద ఫోటో ఎక్సిబిషన్, ముఖ్యమంత్రి తో గ్రూపు ఫోటో ఏర్పాటు, కళాజాత, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు ఉంటాయని తెలిపారు. సభా ప్రాంగణంలో సీటింగ్ ఏర్పాటు, నీటి వసతి, ప్రజలు కూర్చునే ఎంక్లోజర్ లు వాటి మేనేజ్మెంట్, వాటికి స్టికరింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు, ఎల్ఈడి బ్యాక్ డ్రాప్, నిరంతర విద్యుత్ సరఫరా, స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు, మోబిలైజేషన్, శానిటేషన్,మెడికల్ క్యాంపు ఏర్పాటు, అంబులెన్స్, 108, శిలాఫలకాలు తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున ఎస్పీ గారు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గూడూరు కిరణ్ కుమార్, ఎస్డిసి శ్రీనివాసులు, విధులు కేటాయించబడిన జిల్లా అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేతల రౌండ్ టేబుల్ సమావేశం




**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపంలో టిడిపి నెల్లూరు జిల్లా బీసీ విభాగం ఆధ్వర్యంలో బీసీలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న నమ్మకద్రోహం పై కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిల పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నరసింహ యాదవ్ లు హాజరయ్యారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అనేక తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బీసీ లు ఇంకా అభివృద్ధి చెందాలి. దీనికి ప్రభుత్వాల తోడ్పాటు ఉండాలి.ఎవరి నాయకత్వంలో బీసీ లు అభివృధి చెందారో, ఎవరి నాయకత్వంలో బీసీ లు వెనుకబడ్డారో అందరూ ఆలోచించాలి.బీసీ నాయకులను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. 18 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు.ఎన్ని తప్పులైనా చేయండి. కానీ నా నాయకత్వాన్ని సమర్థించండి అని వైసీపీ నాయకులను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారు.ప్రతి జిల్లాకు స్థిరమైన బీసీ నాయకులు ను తయారుచేసిన ఘనత టీడీపీ ది. వైసీపీ లో బీసీ లు ఎదిగే పరిస్థితి లేదు.బీసీ లకు ప్రత్యేక కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. జగన్ మోహన్ రెడ్డి నామమాత్రపు కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి వాటిని నిర్వీర్యం చేశారు..-ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ. బీసీ భవన్ నగరంలోనే ఉండాలని నగర నడిబొడ్డులో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మానించదలిచాం. చేసే మనసు ఉండే నాయకుడు ముఖ్యమంత్రి గా ఉండబట్టి అది సాధ్యమైంది. టీడీపీ హయాంలో ప్రతి జిల్లాకు బీసీ భవన్ మంజూరు చేశారు. టీడీపీ వేసిన శిలాఫలకాన్ని పగలగొట్టడం తప్ప వైసీపీ బీసీ లకు చేసిందేమీ లేదు. టీడీపీ హయాంలో కుల వృత్తుల వారీగా వారికి స్థలాలు కేటాయించాం.అనీల్ కుమార్ బీసీ మంత్రి గా ఉండి జిల్లా లో బీసీ భవన్ ను పూర్తి చేయలేకపోయారు. 75 వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తే అడిగే ధైర్యం వైసీపీ నాయకులకు లేదు.దారి మళ్లించిన నిధులు వెనక్కి ఇచ్చి బీసీ లకు ఖర్చు పెట్టాలని, కేంద్ర మంత్రివర్గం లో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఉండాలని డిమాండ్ తో తీర్మానం చేశాం అని ఆయన అన్నారు. -ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ. టీడీపీ హయాంలో చేతి వృత్తుల వారి స్వయం ఉపాధి పెంచడానికి ఆదరణ పథకాన్ని తీసుకుని వచ్చాం. ఆధునిక పరికరాలు అందించాం.వైసీపీ వారు పని ముట్లను తుప్పు పట్టించారే తప్ప ప్రజలకు ఇవ్వలేదు. బీసీ కులాలు అన్ని కలిసి పూల తోట లా అందంగా కనిపించాలి. అందరం కలిసి కట్టుగాపనిచేయాలి.బీసీలకు ప్రాంతాల వారీగా వేర్వేరు సమస్యలు ఉన్నాయి. బీసీ లకు అండగా టీడీపీ ఉంటుంది. బీసీ లకు ఎప్పుడు అందుబాటులో నాయకుడు చంద్రబాబు. పార్టీనేతలకే అందుబాటు లో ఉండని నాయకుడు జగన్ మోహన్ రెడ్డి.రాక్షస ప్రభుత్వాన్ని ఎదిరించే పా ర్టీ టీడీపీ మాత్రమే. రాక్షస ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు అఖిల పక్షాలు ముం దుకు వచ్చాయి.. చంద్రబాబు నాయుడు అవసరం రాష్ట్రానికి ఉంది. అందరం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని బీసీ ల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.నాయకులు అందరూ తెలిపిన సమస్యలను నోట్ చేశాం. చంద్రబాబు కు తెలిపి పరిష్కారానికి కృషి చేస్తాం.సమావేశంలో వివిధ పార్టీల నేతలు, కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## సిరిగాల రాజన్నకు పులివర్తి వినీల్ నివాళి

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ సిరిగలవారిపల్లికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిరిగాల రాజన్న మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూర్ పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ పార్టీ నాయకులు తో కలసి సిరిగాల రాజన్న పార్థివదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో పలు శివాలయాల్లో నాగల చవితి పండుగ



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు లో పలు శివాలయాల్లో నాగల చవితి పండుగ సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుండి నియమాన్ని తలతో భక్తిశ్రద్ధలతో మహాశివుని అనుగ్రహం పొందుటకు పాలాభిషేకాలు, అర్చనలు అష్టోత్తరాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగల చవితి అనగానే ఉపవాసాలు ఉంటూ భక్తి శ్రద్ధలతో నీ మనస్టలతో మహా శివుని మనసారా పూజిస్తే స్వామి అనుగ్రహం కలుగుతుందని భక్తుల నమ్మకం. అలాగే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి తెల్లవారుజాము నుండి అభిషేకాలతో పాటు సహస్రనామాలు అష్టోత్తరాలు అర్చనలు ప్రత్యేక అలంకరణతో మహా శివుని దర్శనం కొరకు విచ్చేసిన భక్తులకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కూడా దర్శనమిస్తున్నారు కుమార్ స్వామి ప్రత్యేక పూజలతో పాటు నెయ్యాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించి. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపా కేటాక్షములకు ప్రాప్తులు అయ్యారు.





ప్రజాప్రశ్న శనివారం 18 నవంబర్ 2023



## జనసేనతో కలిసే ఎన్నికలకు

- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- ఏపీలో కుంభకోణాలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచింది
- రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంసక రాజకీయాలు నడుస్తున్నాయి

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం దారుణమన్నారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులిస్తోంది. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ లేదు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు ఇవ్వడం లేదు. రోడ్ల పరిస్థితిపై సోషల్ మీడియాలో జోకులు వస్తున్నాయి. రైతులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయి. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి అన్నారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాం ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి నెల్లూ రులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులన్నీ కేం ద్రం నిధులతోనే అని స్పష్టం చేశారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బి ల్లులు ఇవ్వడంలేదని ఆరోపించారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజ లు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఏపీ రోడ్లపై సోషల్ మీడియాలో జోకులు వేసుకుంటున్నారని తెలిపారు. రైతులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పురందేశ్వరి ఆరోపించారు. రాష్ట్రంలో కక్షపూరి త, విధ్వంస రాజకీయాలు నడుస్తున్నాయని అన్నారు. ఏపీలో కుంభకో ణాలపై కేంద్ర ప్రత్యేక దృష్టి పెట్టిందని వెల్లడించారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాయని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## లాస్య వివాహ వేడుకల్లో పాల్గొన్న ఓజిలి తేదేపా నాయకులు



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి తేదేపా సీనియర్ నాయకులు ఓజిలి వెంకటయ్య కుమార్తె ఓజిలి లాస్య వివాహ వేడుకల్లో తేదేపా మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తేదేపా సీనియర్ నాయకులు వల్లూరు రమేష్ బాబు, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ ఖలీల్, సుబ్రహ్మణ్యం రాజు, సూరి రెడ్డి, ఓజిలి భాస్కర్ , ఓజిలి సుష్మంత్ కుమార్ , బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు శుక్రవారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# తిరుమల నగర్‌కి ఇచ్చిన హామీలు ఎక్కడ ఎమ్మెల్యే. పులివర్తి నాని









- ప్రతిపక్షాల పైన కేసులు పెట్టే శ్రద్ధ ప్రజల పైన చూపించి వుంటే బాగుండేది..
- ఇంటి పట్టాల హామీలు ఏమయ్యాయి.
- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి మంగళం పంచాయతీ అభివృద్ధి నా బాధ్యత...నాని
- టిడిపి కార్యకర్తకను ఇబ్బంది పెట్టిన వారిని రెట్టింపు వడ్డీతో సహా వైసిపి నాయకులకు తిరిగి చెల్లిస్తాం..
- పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** గతంలో 2019 ఎన్నికల సమయంలో తిరుమల నగర్ పంచాయతీకి వైసిపి నాయకులు ఇచ్చిన హామీలు పూర్తిగా తుంగలో తొక్కారని, వైసిపి కార్యకర్తల సైతం వాపోతున్నారని, చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మండిపడ్డారు. ఉమ్మడి మంగళం పంచాయతీ తిరుమల నగర్ లో మీ ఇంటికి మీ పులువర్తి నాని కార్యక్రమాన్ని శుక్రవారం పునః ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న పులివర్తి నానికి స్థానిక నాయకులు మహిళలు యువత గజమాల వేసి పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. నాని అందరినీ ఆప్యాయంగా పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకుల కోరిక మేరకు కొన్ని రోజులపాటు ఇంటింటికి కార్యక్రమాన్ని వాయిదా వేశామని వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు కూడా లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు ఇంటి పట్టాలు ఇస్తామని నేటి పాలకులు గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా సర్పంచ్ తదితర నాయకులు ప్రతిపక్షాల పైన కేసులు పెట్టడానికి కేటాయించే సమయం ప్రజాసంక్షేమానికి ఎందుకు కేటాయించడం లేదో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ వనరుల దోపిడీలో నిరంతరం మునిగితేలుతున్న వైసిపి నాయకులు ప్రజాక్షేత్రంలో తల దించుకోక తప్పదని హెచ్చరించారు. సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి వారి పేరుతో ఉన్న తిరుమల నగర్ ను పలు సమస్యలు చుట్టుముట్టటం తనను ఎంతగానో బాధిస్తున్నదని చెప్పారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు తిరుమల నగర్ నుంచి టిటిడిలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇప్పించటానికి తాను హామీ ఇస్తున్నానని తెలిపారు. స్థానికంగా నెలకొని ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించడానికి అవసరమయ్యే నిధులు ఇప్పించే బాధ్యత తనదేనన్నారు. ప్రతి ఇంటికి తాగునీటికి సమస్య లేకుండా అందరి సహకారంతో ముందుకు సాగుదామన్నారు. పులివర్తి నాని అనే తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని అభివృద్ధికి నిజమైన అర్థం చెబుతానని అందరి ముందు మాట ఇస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాలకు తాను సేవకుడిగా ఉంటానని, తనను 2024 ఎన్నికలలో చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు యువత, మహిళలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులందరికీ భూములను పంపిణీ చేస్తాం

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పార్టీలకతీతంగా అర్హత గల పేద రైతులందరికీ భూములను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి వ్యవసాయ భూమి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. పొదలకూరు పట్టణంలోని పివిఎన్ ఫంక్షన్ హాల్ (ద్వారకామాయి) లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఈ



కార్యక్రమాన్ని ప్రారంభించి, రైతులకు భూమి హక్కు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల 24 వేల 709 కుటుంబాలకు ఈ పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. రైతుల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతుల బాగోగుల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చెప్పిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. పొదలకూరు మండలంలో 4372 మంది లబ్ధిదారులకు 6819ఎకరాల భూములకు శాశ్వత హక్కులు కల్పిస్తూ పట్టాలను ఆయన పంపిణీ చేశామన్నారు. ప్రతిపక్షాలు సృష్టించే అడ్డంకులు అధిగమించి పేదలకు, రైతులకు న్యాయం చేస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణ న్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 25వేల మంది రైతులకు వివిధ భూములకు సంబంధించి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాద్,మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, రైతులు, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 18 నవంబర్ 2023

# బడుగు బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే






- తేదేపా యువ పులివర్తి వినీల్
- ప్రభుత్వ ఇండ్ల మంజూరులో ఎస్సీలకు మొండి చెయ్యి
- దళిత వాడల్లో మౌళిక వసతుల కరువు
- ఒక్కసారి టిడిపి ఎమ్మెల్యేగా పులివర్తి నానికి అవకాశం ఇవ్వండి

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :**ఎస్సీలను వైసిపి ప్రభుత్వం అన్ని విధాల దగా చేస్తున్నదని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు, యువ నాయకుడు పులివర్తి వినీల్ ఆరోపించారు. "మీ ఇంటికి మీ పులివర్తి నాని"."బాబు ష్యరీరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వినీల్ చంద్రగిరి మండలంలోని ఐతేపల్లి ,అగరాల హరిజనవాడ ఎస్సీ కాలనీలో ఆయన ఇంటింటికి తిరిగి తెలుగుదేశం చేపట్టబోయే భవిష్యత్ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామాలకు చేరుకున్న వినీల్ తో పాటు టిడిపి నాయకులకు, యువత ,మహిళలు ప్రేమ పూర్వక అపూర్వ స్వాగతం పలికారు బాణాసంచా పేల్చారు.పూలమాలలు వేసి దిష్టి తీశారు. యువ నాయకుడు తమ గ్రామాలకు రావటం ఎంతో శుభసూచికంగా గ్రామస్తులు అభివర్ణించారు. తమ భవిష్యత్తుతో పాటు బిడ్డల భవిష్యత్తును కూడా చెడుపుకున్నామని వినీల్ ముందు పలువురు దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాలలో నేటి పాలనా కాలం పూర్తిగా కక్షపూరితంగా సాగిందన్నారు. ఇకమీదట ఎన్ని తాయిలాలు ఇచ్చిన తాము మోసపోవటానికి సిద్ధంగా లేమని, తెలుగుదేశం పార్టీకి అఖండ విజయం చేకూర్చే వరకు తాము విశ్రమించబోమని వినీల్ ముందు ప్రతిజ్ఞ బూనారు. అనంతరం వారితో యువ నాయకుడు పులివర్తి వినీల్ మాట్లాడుతూ వైసిపి పాలనలో హరిజన గిరిజన వర్గాలకు ఆదరణ కరువు అవటం ఎంతో బాధాకరమన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని గతంలో ఉప ప్రణాళికల నిధులతో ఎస్సీ ఎస్టీ కాలనీలలో మౌలిక వసతులు కల్పించే వారని, ప్రస్తుతం అవి పక్కదారి పట్టడంతో పూర్తిగా మౌలిక వసతులు కొరవడ్డాయని తెలియజేశారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశ విద్యోన్నతి పథకాన్ని ప్రవేశపెట్టి దళిత యువతను విదేశాలలో చదువుకోవటానికి పంపారని, ప్రస్తుతం ఆ పథకాన్ని రద్దుచేసి వైసీపీ ప్రభుత్వం దళితులను పూర్తిగా విదేశా విద్యకు దూరం చేసిందని మండిపడ్డారు. 2024 ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పులివర్తి నానికి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇచ్చి అభివృద్ధి పనులకు నాంది పలుకుదామన్నారు. హరిజన గిరిజన యువతకు ఉపాధి కల్పించే బాధ్యత నాని తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు , కార్యకర్తలు, మహిళలు, యువత ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో పెరిగిన వెంకన్న ఆస్తులు..!

- టిడిపి ఆరోపణలపై టీటీడీ లెక్కలు..!!
- చర్చకు ఆహ్వానం పలికిన ఈఓ ధర్మారెడ్డి



**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుమల శ్రీవారి ఆస్తుల విలువ రికార్డు స్థాయిలో నమోదు అయ్యింది. గత నాలుగేళ్లలో భారీగా పెరిగాయి. గణనీయ^ంగా పెరిగిన భక్తుల రద్దీతో పాటు హుండీ ఆదాయం కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. తిరుమలేశుడికి బ్యాంకుల్లో ఉన్న ఫిక్స్ డిపాజిట్లు, గోల్డ్ డిపాజిట్‌లను టీటీడీ ఈవో ధర్మారెడ్డి ప్రకటించారు. టీటీడీ పాలనపై ఆరోపణ లు చేసిన టీడీపీ నేతలను కూడా టీటీడీ ఈఓ ధర్మారెడ్డి చర్చకు ఆహ్వానించారు.

-పూర్తి పారదర్శకంగా.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పూర్తి పారదర్శకంగా పాలన జరుగుతోందని, విస్తృతంగా ధర్మప్రచారంతోపాటు భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తున్నామని, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. టీడీపీ అధికార ప్రతినిధి శ్రీ ఆనం వెంకటరమణారెడ్డి చేసిన ఆరోపణలపై ఈవో స్పందించారు. తనపై అవాస్తవాలతో కూడిన వ్యక్తిగత ఆరోపణలు చేయడం బాధాకరమని, వాస్తవాలు తెలుసుకుని ఉంటే బాగుండేదని అన్నారు. ఆయన ఆరోపణలను ఈవో ఖండించారు. ఈవోగా పనిచేయడానికి తనకు అర్హత లేదని ఆరోపించారని ఇది వాస్తవం కాదన్నారు. దేవాదాయ చట్టం 107వ సెక్షన్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా కలెక్టర్ లేదా ఆ పోస్టుకు సమానమైన హెూదా ఉన్నవారు ఈవోగా పనిచేయడానికి అర్హులని తెలిపారు. తాను 1991 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ ఐడిఇఎస్ అధికారినని, 33 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పారు.

-అభివృద్ధి కార్యక్రమాలు.

గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో టీటీడీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తిరుమలలో దర్శన దళారులను అరికట్టామని, శ్రీవాణి ట్రస్టుకు ఇప్పటివరకు రూ.1,021 కోట్ల విరాళాలు అందాయని తెలిపారు. ఇప్పటివరకు 550 ఆలయాలు నిర్మించడం జరిగింది. 3 వేలకు పైగా ఆలయాలు వివిధ దశల్లో ఉన్నాయి. 176 పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ చేపట్టామని వివరించారు. వైజాగ్, భువనేశ్వర్, జమ్మూ తదితర ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించామని చెప్పారు. అదేవిధంగా దాతల సహకారంతో రూ.140 కోట్లతో తిరుమలలో మ్యూజియంను ఆధునీకరిస్తున్నామని, రూ.25 కోట్లతో అలిపిరి నడకమార్గంలో పైకప్పు, రూ.25 కోట్లతో నూతన పరకామణి భవనం, రూ.15 కోట్లతో బర్డ్ ఆసుపత్రిలో నూతన వైద్యపరికరాలు ఏర్పాటు చేశామని వివరించారు.

-పెరిగిన డిపాజిట్లు..

2019 జూన్ నుండి 2023 అక్టోబరు వరకు దాదాపు రూ.4800 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, దాదాపు 3885 కిలోల బంగారం డిపాజిట్లు పెరిగాయని ఈవో వెల్లడించారు. ఎస్వీబీసీని విస్తృతంగా భక్తుల్లోకి తీసుకెళ్లామని, భక్తులు స్వచ్ఛందంగా రూ.50 కోట్లకు పైగా విరాళాలు అందిచారని చెప్పారు. స్విమ్స్‌లో రూ.77 కోట్లతో నూతనంగా కార్డియో, న్యూరో బ్లాక్ నిర్మిస్తున్నామని, అదేవిధంగా, రూ.197 కోట్లతో నాలుగేళ్లలో దశలవారీగా మొత్తం భవనాలను ఆధునీకరిస్తామని ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో 2 వేలకు పైగా గుండె ఆపరేషన్లు నిర్వహించామని, 8 గుండె మార్పిడి ఆపరేషన్లు చేశామని, చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రూ.175 కోట్ల విరాళాలు అందాయని తెలిపారు.





## నూతన వధూవరులకు టీటీడీ ప్రత్యేక అవకాశం..



**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నూతన వధూవరులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త జంటలకు తిరుమల శ్రీవారి ఆశీస్సులు పొందే అవకాశాన్ని కల్పించింది. పెళ్లైన జంటకు కళ్యాణోత్సవంతో పాటుగా శ్రీవారి దర్శనం కలిగించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం తాజాగా విధివిధానాలను ప్రకటించింది. వారం రోజుల వ్యవధిలో పెళ్లయిన నవ దంపతులకు వేంకటేశ్వరుని ఆశీస్సులు లభించేలా టీటీడీ ఈ ఆలోచన చేసింది. దీంతో కొత్తగా పెళ్లైన వారికి శ్రీవారి దర్శనం కలగనుంది. పెళ్ళైన వెంటనే తిరుమలకు వచ్చి నూతన వధూవరులు శ్రీవారి కళ్యాణంలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకుంటారు. అలాంటి నూతన వధూవరులకు టీటీడీ ప్రత్యేక అవకాశం కల్పిస్తోంది. నూతన వధూవరులు తిరుమలకు వచ్చి శ్రీవారి కల్యాణంలో పాల్గొంటే సకల సౌఖ్యాలు, దాంపత్య జీవితం సాఫీగా సాగుతుందని భక్తుల విశ్వాసం. కళ్యాణ సేవలో పాల్గొనాలని తిరుమలకు వస్తారు. అయితే ఎలా టికెట్ పొందాలో ..ఎక్కడికి వెళ్లాలో తెలియదు. నూతన వధూవరుల కోసం టీటీడీ రోజుకు 20 టికెట్లను కేటాయించింది. టికెట్ రూ.1000. ఇందులో కళ్యాణోత్సవం, ప్రత్యేక దర్శనం కలిపే ఉంటాయి. ఈ టికెట్ పొందాలంటే కొన్ని నియమాలు పాటించాలి. పెళ్లైన కొత్త జంట ముందుగా సీఆర్‌వో కార్యాలయంలో ఆర్జిత సేవా లక్కీ దిప్ కౌంటర్‌కి వెళితే చాలు. ఫోటో ప్రూఫ్ కింద వధూవరుల పెళ్లి నాటి ఫోటో తప్పని సరి. ఇక లిఖిత పూర్వక ప్రూఫ్ కింద వెడ్డింగ్‌కారుడ కూడా తప్పనిసరి. పళ్ళు వారం రోజుల లోపే ఉండాలి. వీటితో పాటుగా ఆధార్ కార్డ్ సైతం తప్పనిసరిగా ఇవాల్సి ఉంటుంది. ఈ ప్రాసెస్ ద్వారా నూతన వధూవరులు నేరుగా కల్యాణోత్సవ టికెట్ పొందవచ్చని టీటీడీ అధికారులు తెలిపారు. కరెంట్ బుకింగ్ కింద జారీ చేయబడిన 100 కల్యాణోత్సవం టిక్కెట్లలో 20 ఇక నుండి నూతన వధూవరులకు కేటాయించారు. ఏదైనా నిర్దిష్ట రోజున టిక్కెట్‌ను బుక్ చేసుకున్న జంటల సంఖ్య కోటాను మించకపోతే, మిగిలిన టిక్కెట్లు ఇతర యాత్రికులకు సాధారణ కోటా కింద జారీ చేస్తారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఏపీ సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేసిన ఏపి సి ఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా నేటి శుక్రవారం రాత్రి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారు తిరుమలకు శ్రీవారి దర్శనార్థం బయల్దేరి వెళ్లారు. అంతకు మునుపు చైర్మన్ ని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య సాదర స్వాగతం పలికారు.

ప్రజాప్రశ్న
శనివారం 18 నవంబర్ 2023



# జేఎన్టీయూ షటిల్ పోటీలకు సంవిత్ ఎంపిక



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కర్నూలులో జరిగిన జెఎన్ టియు (యూనివర్సిటీ) సెలెక్షన్స్ లో షటిల్ బాడ్మింటన్ టీమ్ కి తిరుపతి సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న గూడూరుకి చెందిన క్రీడాకారుడు సంవిత్ ఎన్నికయ్యాడు. యూనివర్సిటీ పరిధిలో మొత్తం 84 మంది క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. వీరందరికీ నిర్వహించిన పోటీలలో రాణించి వారిలో 7 మంది ఎన్నికయ్యారు. యూనివర్సిటీ టీంకి సంవిత్ ఎంపికవడం పట్ల తల్లిదండ్రులు, సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, సిబ్బంది, గూడూరు షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



# సూళ్లూరుపేట కు 21న సీఎం జగన్ రాక భారీ ఏర్పాట్లు





**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** సీఎం జగన్ ఈనెల 21వ తేదీన సూళ్లూరుపేటకు రానున్నారు. దీంతో హెలిప్యాడ్, బహిరంగ సభా వేదిక స్థలాలను అధికారులు నిర్ధారణ చేసి శుక్రవారం పనులు వేగవంతం చేశారు. సూళ్లూరుపేట కు వైసీపీ అధినాయకులు ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, తిరుపతి వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి జిల్లా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి,జాయింట్ కలెక్టర్ బాలాజీ, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, వైసీపీ నాయుకులు చేరుకున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో సియం సభ ఏర్పాట్లు పరివేక్షణ చేస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పులికాట్ పూడికతీత పనులకు, సూళ్లూరుపేట కాళంగి నదిపై రూ.35 కోట్లతో నిర్మించే వంతెన నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయన్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో (రూ.122కోట్లు) పులికాట్ పూడికతీత పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి అన్నిరకాల పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇప్పటికే మంజూరు అయ్యినట్లు తెలిపారు.నిధుల మంజూరుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది అనీ చెప్పారు.అలాగే కాళంగి నది వంతెన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.35కోట్లను మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేసారు.ఈ రెండు పనులకు టెండర్ల ప్రక్రియ నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం అధికారులతో కలిసి జేసీ బాలాజి, సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని,గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ లు ఏర్పాట్లు ప్రారంభించారు. మాంబట్టు సెజ్‌లోని అపాచి పరిశ్రమలో ఉన్నహెలిప్యాడ్‌నువినియోగించుకోవాలని, దీనికి సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని బహిరంగ సభా వేదికగా ఖరారు చేసినట్లు తెలిపారు

-సీఎంసభ ఏర్పాట్లు వేగవంతం

తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ కేకే బాలాజీ, అధికార యంత్రాంగం, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, పోలీస్ యంత్రాంగం సిఎం సభాస్థలి ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ స్థలం, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం, అపాచీ ప్రాంగణం పక్కన ఉన్న స్థలం, టాటా స్టీల్ ప్రాంగణం ఎదురుగా ఉన్న స్థలాలను పరిశీలించారు. సీఎం సభా ప్రాంగణం ఎక్కడ నిర్వహించాలి అనేది జెసి బాలాజీ ఖారారు చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వడం తో వైసీపీ అధినేతలు, జిల్లా కలెక్టర్ లు నివేదిక ను పరిశీలించి స్థలాలు ఖరారు చేశారు .శుక్రవారం ఎమ్మెల్యే సంజీవయ్య,జేసి బాలాజీ, ఆర్డివో లు సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని,గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ లు అధికారులతో కలిసి పనులు ప్రారంభించారు . ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని అధికారులకు జిల్లా కలెక్టర్ జేసీ సూచించారు.

– సీఎం సభ ఏర్పాట్లలో గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ నిమగ్నం

ఈ నెల 21 సియం జగన్ సూళ్లూరుపేట కు రానున్న నేపథ్యంలో సియం సభ ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి, జె సి బాలాజీ, గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ పరివేక్షణ చేస్తున్నారు. ఆర్డివో కిరణ్ కుమార్ గతం లో వేంకటగిరి లో జరిగిన నేతన్న నేస్తం సభ విజవంతం చేయడం లో నేదురు మల్లి రాం కుమార్ రెడ్డి తో కలిసి పని చేశారు. అదేవిదంగా పోలేరమ్మ జాతర ను కుడా చేశారు. ఇప్పుడు సూళ్లూరు పేట ఎమ్మెల్యే సంజీవయ్య తో కలిసి సియం సభ విజయవంతం చేసేందుకు కంకణం కట్టుకొని పని చేస్తున్నారు. అందరి తో కలిసి పనిచేయడం ఆర్డివో కిరణ్ కుమార్ నైజం.ఈ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, వైసీపీ అధ్యక్షులు నేదురు మల్లి రాం కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య జె సి బాలాజీ,ఆర్డీవో చంద్రముని, ఆర్డివో కిరణ్ కుమార్, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి,సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, నాయుడుపేట, పెళ్లకూరు తహసీల్దార్లు రవికుమార్, జయజయరావు, గోపినాథ్ రెడ్డి, రాజేంద్ర, రామయ్య, మున్సిపల్ కమిషనర్ నరేంద్ర, చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి పాల్గొన్నారు.

# మోడీ ఏకపక్ష ధోరణిని మార్చుకోవాలి

- కృష్ణా జలాల పునః పంపిణీ నోటిఫికేషన్ రద్దు చేయాలి
- కరువు సహాయక చర్యలు చేపట్టాలి
- 20,21న విజయవాడలో 30 గంటల నిరసన దిక్షను జయప్రదం చేయండి
- ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** కృష్ణా జలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు ఆర్‌అండ్ బీ అతిథి గృహం వద్దనున్న మహనీయుల విగ్రహాల ఎదుట గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పీడిత మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 20, 21న విజయవాడలో నిర్వహించనున్న 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రాజెక్టుల వారీగా 811 టిఎంసిలు కేటాయించగా విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకుంటున్నాయన్నారు. మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును బ్రిజేష్ కుమార్ కాలరాయడంపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తోందన్నారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా, బ్రిజేష్ కుమార్ తీర్పు అమల్లోకి రాకుండానే కేంద్రంలో బిజెపి ఓట్ల కోసం రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను జఠిలం చేసి లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేటాయింపులు లేని ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం కృష్ణా నీటి వివాదాలపై మూడు రాష్ట్రాల మధ్య సమస్య పరిష్కారం కాకముందే రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు తిరిగి బ్రిజేష్ కుమార్ ట్రిబనల్ కు కట్టబెట్టడం వెనుక ఆంధ్ర రాష్ట్రానికి అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. కేంద్రంలో బిజెపి విభజన చట్టంలో పొందుపరిచిన హామీలకు తిలోదకాలు ఇచ్చి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు చేయకుండానే అడ్డగోలుగా నిర్ణయాలు చేయడానికి తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా జగన్మోహన్ రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదు కాక 448 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తోందన్నారు. సాధారణ సాగు విస్తీర్ణానికి నోచుకోక, అరకొరగా వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సీమలు పట్టణాలకు వలస పోతున్నాయన్నారు. పశువులకు మేత లేక కబేళాలకు తరలిపోతున్నాయన్నారు. తాగునీటి ఎద్దడి ఆరంభమైందన్నారు. రాష్ట్రంలో వర్షాభావంతో పూర్తిగా కరువు ఛాయలు అలుముకున్నాయన్నారు. కేవలం 103 కరువు ప్రభావం ఉన్నదని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయన తప్పు పట్టారు. గతంలో వైసీపీ శ్రేణులు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటే వర్షాలు రావని, పూర్తిగా కరువు దాపురుస్తుందని చేసిన ఆరోపణలను కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో కరువు ప్రభావం లేదని చెప్పడానికి, కరువు మండలాలను ప్రకటించకుండా ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఒక్క మండలం కూడా ప్రకటించకుండా మూర?ంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కరువు పీడిత మండలాలను అదనంగా చేర్చి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం, పంట సాగు వేయని రైతులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు. ప్రత్యామ్నాయ స్వల్పకాలిక పంటలకు విత్తనాలు, ఎరువులు పురుగు మందులు, పశువుల దాణా, పశుగ్రాస విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ యంత్రాలు సూక్ష్మనీటి సేద్యపు పరికరాలపై ఇచ్చే రాయితీని పెంచి ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు, పంట కాలువల నిర్మాణానికి, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. నిధులు నికర జలాల సాధనకై జరుగుతున్న 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, హైదర్ అలీ, సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు.